




నలుగురు అబ్బాయిలు ఒక అమ్మాయి చుట్టూ ఉంటే, ఆ నలుగురూ ఒకరిమీద ఒకరు పోటీలుగా, ఆమె దృష్టిలోకి వచ్చేసి బాగా పెరిగిపోవ డానికి ప్రయత్నిస్తుంటారని మేము అనుకుంటాము. నిజానికి వాదం సరైనదే కావచ్చునని మేము ఋజావు పరచగలము. కాదూ, కూడదంటే నే పెరిగిన రచయిత

మిత్రుడి పరిభాషలో ఇది 'ఏ' రూలు కాబట్టి అందరి విషయంలోనూ ఒకేవిధంగా వర్తిస్తుంది. నేనూ సాధారణ మానవుణ్నే కాబట్టి సుజాతఫైల్స్‌లో ఒక్క సారిగా ( అంచెలంచెలుగా కాకుండా) ఎదిగిపోవాలని ప్రయత్నం చేశాను. సుజాత ఎదట నా యోగ్యతల్ని

(తరువాయి 39 వ పేజీలో)

(35 వ పేజీ తరువాయి)

కొన్ని సంఘటనలకు మనసును కదిలించే శక్తి ఉంది. స్వయంగా అనుభవించవలసిన అవసరం లేదు. వాటిని గురించి వింటే చాలు. దర్శించినా చాలు. ఆర్ద్రమైన మనసుతో తరవాత వాటిని స్వకీయమైన అనుభూతులుగా పరిగణించడం సహజం. అంతటితో సంతృప్తి చెందితే మాత్రం ప్రమాదం ఉండదు.

నిరూపించుకోడానికీ, పెంచుకోడానికీ తగిన గట్టి కారణం నా కైతే అసలు కనబడలేదు. సుజాత తరుణి కానీ పెళ్ళయి కొన్ని మాసాలు దాటాయి. అన్నివిధాలా అర్హుడయిన మగాడు తన స్వంతం కాబట్టి, అతనిలో లేని నా అదనపు అర్హతను గుర్తించి తన దురదృష్టానికి కుమిలిపోయి, తన్నుతానే నిందించుకునే వనిత అంతకన్నా కాదు. శంకరం ( భర్త) మాటాడే ప్రతి మాటనూ కళ్ళద్వారా అభినందిస్తున్న ఆమె కళ్ళను నేను ఒక్కణ్ణే గమనించానన్నది సత్యదూరం కాదు.

కాని. . .

ఆమెను ఆకర్షించుకోవాలి.

సుజాత నే నింతకుముందు ఎరిగిన అమ్మాయి అయిఉంటే నే నింత కష్టపడవలసిన అవసరం లేకపోయేది.

రాత్రి భోజనం చేసిన వెంటనే కొత్తగా ఏర్పడిన మిత్రుడు నారాయణ దారిలో కనబడి ఉండకపోతే ఈ కథ జరిగేది కాదు. అతనితో కాసిని కబుర్లు చెబుతూ ఆబిడ్స్‌లో నడిచి ఉండకపోతే సుజాతకి నేను పరిచయం అవ్వబడేవాణ్ణే అంతకన్నా కాదు. సుజాత, నారాయణస్నేహితుడిభార్య. నారాయణ నసపిట్టలా వాగుతుంటాడు. పొట్టిగా, లావుగా ఉంటాడు. ఏదో గొప్పవిశేషం చెప్పబోతున్నట్లుగా కన్ను లరమూతగా పెడతాడు. అతనిలో అదో పెద్ద ఆకర్షణ. అసలతను ఈ ఊరువచ్చి ఇంకో నెల రోజులు తిరగకముందే, రెండేళ్ళగా ఈ ఊర్లో ఉంటున్న నా కంటే ఎక్కువ మిత్రుల్ని సంపాదించాడు.

ఆ ముచ్చటైన జంట రాత్రి ఏడెనిమిది గంట లప్పుడు ఆబిడ్స్‌షాపులలో ( సుజాత ఖరీదైన కోరికలను తీర్చగలిగే భర్త శంకరం అయినప్పుడు) తిరగడంలో అతిశయోక్తి లేదు. ట్యూబ్‌లైట్ల కాంతిలో ఖరీదయిన బట్టలషాపులో ఓ అడుగు వేయబోతుంటే నారాయణ వాళ్ళని ఆపేశాడు. ఆ జంటతోపాటు, ఇంకో యువకుడు కూడా ఉన్నాడు. అతను శంకరం మిత్రుడు వెంకట్రావు. ఇద్దరూ ఒకే ఆఫీసని, అతనూ దార్లోనే వీళ్ళకు కలిసినట్లు తెలిసింది. పరస్పర పరిచయాలు మొగుళ్ళ వరకే పరిమితమయి ఊరుకున్నాయి. సంస్కారానికి భయపడిపోయి, జంకుతూ సనిలోసనిగా, నన్నూ, వెంకట్రావునీ, నారాయణని భార్యకి పరిచయం చేశాడు శంకరం.

ఆబిడ్స్‌నుండి కోటీకి వెళ్ళేదూరం ఇరవై నిమిషాలు.

**గుమ్మా ప్రసన్న కుమార్**

ఈ కాలాన్ని సద్వినియోగం చేసుకుందామన్న ప్రయత్నం మా ముగ్గురిలోనూ కొట్టవచ్చినట్లుగానే కనబడుతూంది. పోతే, వాళ్ళిద్దరికన్నా నేనే మౌనంగా ఉండిపోయాను. నా సంసారాన్ని నలుగురికీ చెబుదామన్న ఉద్దేశంనాది కాదు.

ముగ్గురం ఆ జంటని అనుసరించాం. వాళ్ళిద్దరి ఆహ్వానంపై ఓ షాపులోకి దూరాము. వెంకట్రావు చాకచక్యంగా షాపులోని అమ్మకందార్లతో కుస్తీ పడుతున్నాడు. ప్రతి మాటలోనూ హాస్యం కలుపుతూ, హైదరాబాద్‌లో షాపులెలా ఉంటాయో, ఎలా బేరమాడాలో, ఎక్కడ కొంటే బాగుంటుందో అన్న విషయాలపై ఇంతకుముందే సిద్ధమయిన మనిషిలా ఏకధాటిగా మాట్లాడుతున్నాడు.

వెంకట్రావు, నారాయణ ఒకే మూసలోంచి వచ్చినట్లున్నారు. నారాయణ వంతపాట. అక్కడక్కడ వెంకట్రావు మరిచిపోయినట్లున్న ఖాళీలను నారాయణ అందిస్తుంటే, వాటిని నిరభ్యంతరంగా వాడేసుకుంటూ కలగాపులగం చేస్తుంటే సుజాత ఆనందిస్తున్నట్లు అందరితోపాటుగా నేనూ అనుకోడం జరిగింది. అది నిజంకూడా. ఆ ఉత్సాహపు మందును ఇంకా సేవిస్తూ వాళ్ళిద్దరూ రెచ్చిపోతూ ఉండడంకూడా గమనించాను.


షాపులోంచి బయటపడ్డాం. రంగురంగుల దీపాల మధ్య అందంగా పరుగులిడుతున్న వాతావరణంలో పిల్లతెమ్మెరలు వీస్తుంటే కోటీవేపు నడక సాగించాం. ఇంకా నారాయణ వెంకట్రావుల కథలు కొనసాగుతూనే ఉన్నాయి. సుజాతని ఉన్నట్లుండి అక్కడికక్కడ నిలబెట్టి, వెంకట్రావు నారాయణలని గురించి అభిప్రాయం అడిగితే 'వీళ్ళిద్దరూ మా హుషారైన వాళ్ళు. వీళ్ళ మాటలు వింటూ కాలాన్ని మరిచిపోగలమంటే అతిశయోక్తి కాదు' అని అనేటట్లుంది.

ఈ ఊహ నా మనస్సు చివుక్కుమనిపించేట్లు చేసింది. నా యోగ్యతల్ని నేనే ఆవిడముందు పరుచుకుందామా అనిపించింది. మనిషి తన యోగ్యతలను తనే చెప్పుకునే దుస్థితి ప్రపంచంలో మరోటి లేదు. నేను ఒప్పుకుంటాను. కానీ ఎలా? నేను ఒకానొక రచయితనని ఆమెకి తెలిస్తే చాలు. ఎలా తెలియపరచడం అన్నది సమస్య అయి కూర్చుంది. ఆలోచిస్తున్నాను. సుజాత పాములా వింటూంది వాళ్ళ మాటల్ని. కళ్ళు చిత్రంగా తిప్పుతూంది. ఉన్నట్లుండి నారాయణ నన్ను ఉద్దేశిస్తూ గట్టిగా అన్నాడు: "ఏమిటో కవిగారు మౌనంగా ఉన్నారు. ప్లాటా?"

నారాయణకి మనసులోనే కృతజ్ఞత లర్పించాను. నిజానికి నేను ఈ తరుణం కోసమే ఎదురుచూస్తున్నాను. అతని నోటివెంటనే మరికొంత చెప్పించాలంటే నేను మౌనంగానే ఉండాలి. చిన్నగా నవ్వేసి ఊరుకున్నాను.

నారాయణలో ఉత్సాహం పుంజుకున్నట్లు గమనించాను. సుజాతకేసి చూసి నవ్వుతూ అన్నాడు: "నేను అన్నది కరెక్టవునో కాదో అడగండి. ప్లాటుకోసమే ఆలోచిస్తున్నాడని నాకు తెలుసు. నా మాటకి తిరుగుండదంతే."

తనన్నది కరక్టవునా కాదా అన్న విషయాన్ని నా చేత ఒప్పించేసి, తన మనుషుల్ని, ఆలోచనల్ని ఎలా పసిగట్టగలడో అన్న నైపుణ్యంతో మరో సావు



పలువురికి, ముఖ్యంగా గ్రామీణులలో ఇతరుల విషయాలు తెలుసుకోవడం అంటే చాలా ఆసక్తి ఉంటుంది. తమకు సంబంధించిన వివరాలు చెప్పడం అయిష్టం. ప్రభుత్వాధికారి వేసే ప్రశ్నలకు ఆ వృద్ధుడు మరీ దారుణంగా ఏకాక్షర సమాధానాలు ఇస్తున్నాడు.

"నీ పేరు?"

"హుఁ"

"ఆస్తి ఎంత?"

"హుఁ"

"పిల్లలు ఎందరు?"

"హుఁ"

ఆ అధికారి ఇంక చిరాకు ఆపుకోలేకపోయాడు. "ఈ వివరాలు అన్నీ చెప్పితే కాని లాభం లేదు. ప్రభుత్వం నీకేమైనా ధన సహాయం కూడా చెయ్యవచ్చు" అన్నాడు.

"ఎంత?" అనడిగాడు వృద్ధుడు.

కితో బరువును సుజాత దృష్టిలో వేయబోయి నప్పులో కాలేశాననిపించింది. ఎందుకంటే ఇంక సుజాత దృష్టి నా వేపే ఉంటుంది కనక. ఆంధ్రదేశంలో రెండు మూడు కథలు అచ్చులో చూసుకున్న కథకుడు రచయితగానే చెలామణి అయిపోతాడు. పది మందిలో రచయితకుండే విలువ తక్కువ కాదు.

సుజాత 'నిజమా' అన్నట్లు నా వేపు చూసింది.

దాన్ని నేను చిరునవ్వుతోనే ఒప్పేసుకున్నాను. ఈ అకాల సంతోషసమయానికి నా మనస్సు పొంగి పోయింది. ఆకాశం కేసి ఓసారి చూసి తల వంచుకుని నడవసాగాను.

సుజాత ఆశ్చర్యాన్నించి తేరుకోకుండానే అడిగింది: "రమాపతి మీరేనా?"

"అవును" అన్నాను తల వంచుకునే.

నారాయణ, తదితరులు, సుజాత దృష్టి నావేపు మళ్లడం చూసి నన్ను శతవిధాలా తిట్టుకుంటూ ఉండవచ్చని అనుమానం కలిగింది. నా కోరికకూడా అదే.

"మీ పేరు రమాపతి అని ఆయన చెప్పినప్పుడు ఎవరో అనుకున్నాను. కథలు రాసే రమాపతి మీరూ ఒక్కరేనన్నమాట. మీ కథలన్నీ చదివాను. వసంతం అన్న కథ నా పెట్లోనే ఉంది. చాలా బావుందా కథ"— సుజాత మెచ్చుకుంది.

కొంచెం కాలరు సవరించుకుని చుట్టూ చూ! చిరునవ్వు పులుముకున్నాను. నారాయణ మొఖం కొంచెం వాడినట్లనిపించింది. రెండు నిమిషాలు మౌనంగా నడిచాం.

"రియల్లీ మార్వెలస్"— ఇంగ్లీషులో మరోసారి మెచ్చుకుంది. బహుశః ఆ కథలోని పాత్రలను గుర్తుకు చేసుకుని ఈ పదజాలాన్ని ప్రయోగించి ఉండవచ్చునని తోచింది నాకు.

శంకరం పేవ్‌మెంటుమీద ఏదో బేరం చేస్తూ ఆగిపోయాడు. చిన్నగా నడుస్తున్నాం.

నాలోని జీవుడు నన్ను పొడిచాడు. మించిన సమయం దొరకదు. ఆ కథ అంత బాగుందని సుజాత మెచ్చుకుంది. కాబట్టి ఆ ఆడకూతురి ముందు, ఆ కథ రాయబోయేముందు జరిగిన సంఘటన వివరిద్దామన్న ఉద్దేశం కలిగింది నాకు. కల్పించి, కథ సృష్టించి, అదిచెప్పి సుజాతని పూర్తిగా ఆకట్టుకున్నాను. బొంబాయిలో ఓ గుడ్డిది తారసిల్లినట్లూ, దాన్నిచూసి నా హృదయం చేసిన ఆర్భాటం కథ అయిందని ముగించిన తరవాత 'నీ సొది ఖక చాల్లే. ఆపు' అన్నట్లు నారాయణ అందుకున్నాడు.

"రమాపతిగారు చెప్పిందే మూలోగానీ సరిగ్గా నెల రోజుల కిందట ద్వారకాహోటలు టర్నింగులో నా కళ్లకి ఎదురుగా జరిగిన సంఘటన చెబితే మీరు ఆశ్చర్యపోతారు. నా గుండె తిరిగి పనిచేస్తోందా లేదా అన్న అనుమానం అరగంట తరవాత వచ్చింది అది చూస్తే. నిజమండీ. పచ్చినిజం!" అన్నాడు కళ్లు పెద్దవి చేస్తూ.

సుజాత ఆశ్చర్యంగా చూసింది నారాయణవేపు.

'దొంగవెధవా!' నారాయణనిమనసులో అభినందించక తప్పలేదు. సుజాతని మళ్లీ తనవేపు తిప్పుకున్నాడు.

"చెప్పండి" అన్నాను నేను, సభ్యతను పాటించి.

నారాయణ ప్రారంభించాడు. "ఏమయిందో తెలుసా ధైర్యం దాచుకుంది. ఎనిమిదో నెంబరు బస్సులో నాంపల్లి వెళుతున్నాను. నా ఎదురుగా ఇద్దరమ్మాయిలు కూర్చున్నారు. బస్సు మంచి స్పీడుగా పోతూంది. నాకు అప్పుడే అనిపించింది. ఏదో అశుభం జరగబోతున్నట్లు. మా బస్సుముందు కోకాకోలావాన్



పోతూంది. వాన్ ఉన్నట్లుండి ఆగిపోయింది. బస్సుని కంట్రోల్ చేయలేకపోయాడు డ్రైవరు. వాన్‌కి గుద్దుకుంది. అప్పుడు ఏమయిందో తెలుసా?" అన్నాడు నారాయణ ఆపుతూ.

శంకరం బాగా వెనకబడి పోయాడు.

సుజాత ఆశ్చర్యంగా చూడ్డంలో ఎంతో అందముంది.

"ఏమయిందో తెలుసా? బస్సుకి ముందున్న అద్దం పగిలింది. . . అబ్బ. . . చెప్పలేను. హారిబుల్‌సీన్. ఒళ్లు గగుర్పొడుస్తుంది. ఆ రాత్రి జ్వరం వచ్చింది నాకు. సరే, పగిలిపోయి ఆ పీసెస్ ఆ ఇద్దరిలో ఓ అమ్మాయికళ్లల్లో పడి. . . కళ్లంట రక్తం. . . నేను చూడలేకపోయాను. వాళ్లు ఉండేది మా వీధి లోనే. నేను బాగా ఎరిగిన కుటుంబమే. ఆఖరికి సహాయం చేయగలిగే ధైర్యంకూడా లేని పిరికి గుండెతో. . ."

ఇంకేదో అనబోతుండేసరికి నా ఒళ్లు మండి పోయింది.

"అబద్ధం. పచ్చిఅబద్ధం. శుద్ధాబద్ధం"— గట్టిగా అరిచాను.

"ఆ బస్సులో మీరున్నారా? నిజం చెప్పండి నారాయణగారూ?" గద్గదంగా అన్నాను. "ఆ బస్సులో మా ఎదురుగా వృద్ధదంపతులు ఉన్నారు. నేనూ మా చెల్లీ ఒకే సీటులో కూర్చున్నాం. మా చెల్లి ఇంకా హాస్పిటల్లోనే ఉంది." నారాయణ మొహం కేసి చూశాను. పాలిపోయి ఉంది. రక్తంలేని మనిషిగా రూపొందుతున్నాడు. నీరసంగా అడుగులేస్తూ అన్నాడు: "మరి. . . మరి. . . నా ఫ్రెండు చెప్పింది అబద్ధమన్న మాట." సిగ్గుపడుతూ అన్నాడు. "నిజానికి నేను చూడలేదు.,ఒకరు చెప్పగా విని. . ."

విజయగర్వంతో చుట్టూ చూశాను. సుజాతవేపు చూశాను. సుజాత జాలిగా, సానుభూతిగా చూసినట్లయింది. ఆమె కళ్లలో నీరు సుళ్లు తిరుగుతూంది. నేనెప్పుడూ అంతే! నేను చెప్పిన కథ చాలా సహజంగా ఉంటుందిట! సుజాత, పాపం బేలమనను. నా కథతో కదిలిపోయి ఉంటుంది.

శంకరం మమ్మల్ని చేరుకున్నాడు. కోటీదాటేశాం. మాటలలో ఆ సంగతి గమనించక లేదు.

శంకరం అన్నాడు: "ఏమిటి అందరూ మౌనంగా ఉన్నారే?. . . మా ఇంటికే వచ్చేశాం. రండి. . . రండి కొంచెం కాఫీతాగి వెళుదురుగాని." ఆహ్వానించాడు.

నేను ఎరిగిఉన్నట్లుగానే ఆ ఆహ్వానాన్ని అందుకున్నాను. వెంకట్రావ్‌కూడా సిద్ధంగానే ఉన్నాడు. నారాయణ చాలా పని ఉందంటూ వెళ్లిపోయాడు. అతను ఎందుకు వెళ్లిపోయాడో నాకు తెలుసు. పాములవాడు నాదస్వరాన్ని ఊది జంతువుల నన్నింటినీ పాములయి పొమ్మంటే ఎలా?

వీధివాకిలి తెరిచే ఉంది. తలుపు కొట్టనక్కర లేకుండానే నలుగురం ఒక్కసారిగా గదిలోకి జొరబడ్డాం. ఈ దురాక్రమణకి సిద్ధంగా లేనట్లు అక్కడ పడక కుర్చీలో పడుక్కుని ఉన్న లేజవ్వని ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచి సవరించుకుని "అక్కా!" అంది.

సుజాత జాలిగా చెల్లివేపు చూసి నా వేపు తిరిగి నిర్వికారంగా అంది: "ద్వారకాహోటలు టర్నింగులో మీ రిద్దరూ చెబుతున్నట్లుగా ఆ రోజే ఏవో రెండు ఏక్సిడెంట్లు అలాగే జరిగిఉంటే మూడోది కూడా ఆ రోజే, అదే బస్సులో, అదే టైముకి నేను నా చెల్లి పక్కనుండగా జరిగిపోయింది"— సుజాత కళ్లలో ఉలికిన నీరు నిలవడం లేదు.

సుజాత చెల్లి పరుగున లోపలికి పోబోతూ కుర్చీ అడ్డు తగలగా పడిపోబోతూ, సుజాత చేయి ఆసరా దొరకగా ఆమెఒళ్లో ఒదిగిపోయింది. ★